నర్సాపూర్: క్యాంపు కార్యాలయంలో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, నాయకులు

మెదక్ (నమస్తే తెలంగాణ) : టీఎన్జీవో భవన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు నరేందర్

మెదక్ అర్బన్ : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

ముప్పన్నెల రెపరెపలు

మెదక్ మున్సిపాలిటీ: క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

తూప్రాన్: ఆర్డీవో కార్యాలయం ఆవరణలో..

రామాయంపేట: పార్టీ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

■ ఊరూవాడా పంద్రాగస్టు వేడుకలు

■ జెండాలను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు

ఊరూవాడా త్రివర్ణ శోభితమైంది. పంద్రాగస్టు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులు వీధుల్లో తిరుగుతూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ.. ప్రభాత భేరి మోగించారు.

- న్యూస్ నెట్‌వర్క్, మెదక్ జిల్లా, ఆగస్టు 15

మెదక్ అర్బన్ : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

పెద్దశంకరంపేట: జెండాను ఆవిష్కరిస్తున్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


మెదక్ రూరల్ : పీఏసీఎస్ కార్యాలయంలో..

వెల్దుర్తి : ఎంపీడీవో కార్యాలయంలో..

పాపన్నపేట : ఏడుపాయలలో..

నిజాంపేట : ఎంపీపీ కార్యాలయ ఆవరణలో..

చిలిపిచెడ్ : జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

వెల్దుర్తి : జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ తులసీరాం

అల్లాదుర్గం : టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయంలో..

రామాయంపేట: మున్సిపల్ కార్యాలయంలో..

రేగోడ్ : జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ బాలలక్ష్మి

శివ్వంపేట: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్

చేగుంట: ఎంపీడీవో కార్యాలయంలో..

మనోహరాబాద్: రంగాయిపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎంఎస్ అగర్వాల్ సిబ్బంది

చిన్నశంకరంపేట : జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో దామోదర్

కొల్చారం: తహసీల్దార్ కార్యాలయం ముందు జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ గఫార్ మియా

అనారోగ్యంతో ఉద్యమకారుడు మృతి

శ్రీనివాస్ (ఫైల్)

వెల్దుర్తి, ఆగస్టు 15 : మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముల్కశ్రీనివాస్ (52) గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో దవాఖానలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. కొన్నేండ్ల నుంచి కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న శ్రీనివాస్ పరిస్థితి విషమం కావడంతో కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స చేయించుకుంటున్నారు. ఈ క్రమంలో గురువారం శ్రీనివాస్ మృతిచెందాడు. ముల్క శ్రీనివాస్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నాడు. 2001లో బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి వెల్దుర్తి మండలంలో ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడిగా పని చేశారు. తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఆయన భార్య లక్ష్మి జడ్పీటీసీగా గెలుపొందారు. శ్రీనివాస్‌కు భార్య లక్ష్మి, కుమారుడు రాఘవేందర్, కూతురు రాజేశ్వరి ఉన్నారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ వెల్దుర్తి, మాసాయిపేట మండలాల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, తోట నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణాగౌడ్, అశోక్‌రెడ్డి, రమేశ్‌చందర్, అశోక్‌గౌడ్, కిషన్‌రెడ్డి, సత్యంగౌడ్, నర్సింహులుతో పాటు పలు పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

జెండాను ఆవిష్కరించేందుకు నేతల మధ్య గొడవ

శివ్వంపేట, ఆగస్టు 15 : జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు గొడవ పడ్డారు. వివరాలు.. శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద విగ్రహదాత బీఆర్ఎస్ నాయకుడు పిట్ల సత్యనారాయణ ప్రతీ సంవత్సరంలాగే జాతీయ జెండా ఎగుర వేసేందుకు ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం పిట్ల సత్యనారాయణ జెండా ఎగుర వేసే క్రమంలో నేను ఎగుర వేస్తానని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది... మేమే ఎగురవేస్తామని పలువురు కాంగ్రెస్ నాయకులు గొడవకు దారితీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువురికి నచ్చజెప్పారు. చివరకు రిటైర్డ్ హెచ్ఎం గోపాలశర్మ జాతీయజెండా ఎగురవేయగా గొడవ సద్దుమణిగింది.

కేంద్రప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి

రామాయంపేట, ఆగస్టు 15: కేంద్ర ప్రభుత్వం కార్మికులపై నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తున్నదని తన వైఖరిని మార్చుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి నుంచి కొనసాగించిన జనజాగరణ దీక్షను అర్ధరాత్రి వరకు కొనసాగించారు. అనంతరం మల్లేశం మాట్లాడు తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని రక్షించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు బాలమణి పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు యువకుడికి తీవ్రగాయాలు

రామాయంపేట, ఆగస్టు 15 : ప్రమాదశాత్తు ఓ యువకుడికి మంటలంటుకుని తీవ్రంగా గాయపడిన ఘటన మండల పరిధిలోని కిషన్‌నాయక్ తండాలో గురువారం జరిగింది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాలు.. తండాకు చెందిన గిరిజన యువకుడు మోహన్‌నాయక్ తన వ్యవసాయ బోరుబావి వద్ద పైప్‌లైన్ మరమ్మతులు చేస్తున్నాడు. పైప్‌లో నుంచి నీరు రావడానికి పైప్‌ను పెట్రోల్‌లో వేడి చేస్తుండగా ప్రమాదవశాత్తు పెట్రోల్ తన ఒంటిపై పడి మంటలంటుకుని తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబీకులు 108 అంబులెన్సులో రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే మెరుగైన చికిత్సల కోసం కామారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఏరియా దవాఖానకు తీసుకెళ్లి చికిత్సలు చేయిస్తున్నారు.

పరిస్థితి విషమించి రైతు మృతి

మల్లేశ్ (ఫైల్)

శివ్వంపేట, ఆగస్టు 15 : పరిస్థితి విషమించి రైతు మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు.. శివ్వంపేటకు చెందిన రైతు గుమ్మడిదల మల్లేశ్ (51) ఈ నెల 9న పొలానికి పురుగుల మందు స్ప్రే చేసి తిరిగి ఇంటికి రాగా ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో కుంటుంబీకులు దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి గురువారం ఉదయం మృతి చెందాడు. మృతుడి మామ కల్లూరి ముత్యాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

వెల్దుర్తి, ఆగస్టు 15: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇవ్వడం అభినందనీయమని ఎంఈవో యాదగిరి అన్నారు. వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 సంవత్సరంలో పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఐదు గురు విద్యార్థులకు పట్టణానికి చెందిన పూర్వ విద్యార్థి నాళ్లచెరువు రమేశ్‌గౌడ్ నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. దాతలు ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం సాంబయ్య, రిటైర్డ్ హెచ్ఎం వెంకటరమణ, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మహేశ్‌గౌడ్, కర్రె వెంకటేశం, నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమోషన్ పొందిన ఉద్యోగికి సన్మానం


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు

రామాయంపేట, ఆగస్టు 15 : ఇటీవల జరిగిన బదిలీల్లో ఉద్యోగోన్నతి పొందిన గిరిజన ఉపాధ్యాయుడు విఠల్‌నాయక్‌ను గురువారం రామాయంపేటలోని గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మరిన్ని ప్రమోషన్లు పొందాలని సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఉమ్లా నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, నాయకులు రాజేందర్ నాయక్, భుక్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, ఆగస్టు15 : కాంగ్రెస్ పభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో బీఆర్ఎస్ మండల కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 40 శాతం మంది రైతులకు పంట రుణమాఫీ కాలేదన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి రైతులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. రైతుబంధు డబ్బులు ఇంకా రైతులకు చెల్లించలేదని, రైతుబీమా ప్రీమియం గడువు ముగిసిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరందరూ కలిసి కట్టుగా పనిచేసి ప్రతి గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను అధిక మెజారిటీతో బీఆర్ఎస్ కైవసం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, నాయకులు సురేశ్‌గౌడ్, కోనం అంజయ్య, బోండ్ల దత్తు, యాదూల్, మానిక్‌రెడ్డి, రమేశ్, విఠల్, శంకర్‌గౌడ్, విఠల్‌గౌడ్, రవి, కిషన్, సంగమేశ్వర్, అంజయ్య, రాములు, గోపాల్, అరుణ్, భూంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాకిటి లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నడుద్దాం

శివ్వంపేటలోని లక్ష్మారెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

శివ్వంపేట, ఆగస్టు 15 : నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి భర్త స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నడుద్దామని మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. గురువారం లక్ష్మారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని శివ్వంపేటలో ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ్వంపేట మండలానికి జడ్పీటీసీగా చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు నువ్వుల దశరథ, గోవింద్‌నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, సీనియర్ నాయకులు మర్రి మహేందర్‌రెడ్డి, దుర్గంరమేశ్, యాదాగౌడ్, ఆంజనేయులు, లక్ష్మీనర్సయ్య, బేగరి నర్సయ్య తదితరులు ఉన్నారు.

ఆరోగ్య సిబ్బంది సేవలు అభినందనీయం

ప్రభుత్వ దవాఖానలో నర్సులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ స్నేహబంధు

రామాయంపేట, ఆగస్టు 15 : ప్రభుత్వ దవాఖానలో రోగులకు నర్సులు అందిస్తు విశిష్ట సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు దామోదర్‌రావు, కార్యదర్శి కందిమళ్ల శ్రీనివాస్‌రావు తెలిపారు. గురువారం రామాయంపేట ప్రభుత్వ దవాఖానాలో ఉత్తమ సేవలు అందిస్తున్న శ్రీలత, సుభాషిణిలకు మెమెంటోలను అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వారు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు గురువయ్య, భూపాల్ దవాఖాన సూరింటెండెంట్ డాక్టర్ లింబాద్రి, సుకేశిని, వరుణ్‌తేజ్, జయలక్ష్మి పాల్గొన్నారు.

రాంపూర్ పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

పాఠశాలకు ప్రింటర్ బహూకరిస్తున్న దాత ప్రవీణ్

నిజాంపేట, ఆగస్టు 15 : మండల పరిధిలోని రాంపూర్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పొన్నబోయిన ప్రవీణ్ కలర్ ప్రింటర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పద్మారెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ప్రింటర్‌ను అందించిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మండల కో-ఆప్షన్ మాజీ సభ్యుడు గౌస్, లక్ష్మణ్, కరుణాకర్, స్వామిగౌడ్, యాదగౌడ్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి

మనోహరాబాద్, ఆగస్టు 15 : ఐటీసీ, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం దండుపల్లిలోని ఐటీసీ, ప్రథమ్ ఉపాధి శిక్షణ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో పదో తరగతి నుంచి ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి లభించకుండా ఉంటున్న యువతీయువకులకు ఐటీసీ, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 45 రోజుల పాటు ఎలక్ట్రానిక్, బ్యూటీషన్, కంప్యూటర్ తదితర రంగాల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. శిక్షణ సమయంలో ఉచితంగా వసతి, భోజన సదుపాయాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ జావిద్‌పాషా, క్లస్టర్ హెడ్ రసూల్, నాయకుడు సుధాకర్‌రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎస్‌బీఐ విశ్రాంత ఉద్యోగి సత్యనారాయణ

చేగుంట, ఆగస్టు 15 : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఏడాది పంద్రాగస్టు, 26 జనవరికి బహుమతులు అందజేయడం సంతోషంగా ఉందని చేగుంట ఎస్‌బీఐ విశ్రాంత ఉద్యోగి సిరుగోజి సత్యనారాయణ పేర్కొన్నారు. చేగుంటలోని ఎస్సీ కాలనీలోఉన్న ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేస్తారు. అందులో భాగంగా గురువారం చేగుంటలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వెంకయ్య మేస్త్రీ తదితరులు పాల్గొన్నారు.